**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 22 జనవరి, 2023.**

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తెస్తున్నట్లు విడుదల చేసిన జివోపై భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. దీని కొనసాగింపుకోసం 40 రోజుల క్రితమే సిపిఐ(యం) రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉత్తరం వ్రాసింది. కెవిపిఎస్ సహా అనేక దళిత, గిరిజన సంఘాలు, ఇతర ప్రజాసంఘాలు దీన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేశాయి. అయితే ఈ ఆర్డినెన్సును అసెంబ్లీలో చట్ట రూపంలో తీసుకురావాల్సి ఉన్నది. ఆ సమయంలో పాత చట్టంలో ఉన్న లోపాలను సరిదిద్దాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

నిర్దిష్ట గడువుతో నిమిత్తం లేకుండా సమాజంలోని అన్ని తరగతులతోపాటు ఎస్సీ, ఎస్టీలు, వారి నివాసిత ప్రాంతాలు సమానంగా అభివృద్ధి అయ్యేదాకా ఈ చట్టం కొనసాగాలి. ముందు సంవత్సరం కేటాయించిన నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయిన వాటిని ఆ తదుపరి సంవత్సరం నిధులలో కలిపే విధంగా చట్ట సవరణ చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా సబ్‌ప్లాన్‌కు చట్టభద్రత కల్పిస్తూ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి